# 66. అత్ తహ్రీమ్ (నిషిద్ధం) సూరా

## పరిచయం

ఈ సూరా మదీనా కాలానికి చెందినది. ఇందులో 12 ఆయతులు ఉన్నాయి. ఈ సూరా ప్రవక్త ముహమ్మద్(సఅసం) కుటుంబ జీవనం గురించి, ఆయన భార్యల వివాదాల గురించి తెలియజేసింది. ఈ సమస్యలకు సూచించబడిన పరిష్కారాన్ని విశ్వాసులు ఒక పాఠంగా, సంతోషకరమైన కుటుంబ జీవనానికి ఆదర్శంగా స్వీకరించాలని చెప్పడం జరిగింది. ఈ సూరా మొదటి ఆయత్‌లో వచ్చిన పదాన్నే దీనికి పేరుగా పెట్టడం జరిగింది. ఈ సూరాలో రెండు ముఖ్యమైన విషయాలను ప్రస్తావించడం జరిగింది. మొదటి విషయం, ప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన భార్యలను దూరంగా ఉంచారు. అందుకు కారణం వారిలో కొందరు ఈర్ష్యా అసూయలకు గురికావడం వల్ల ఆయన అలా చేయవలసి వచ్చింది.

రెండవ విషయం ప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన భార్యలలో ఒకరికి ఒక రహస్యాన్ని తెలియజేసారు. ఆమె ఆ విషయాన్ని మరో భార్యకు చెప్పారు. ఈ విషయం తెలిసి ప్రవక్త (సఅసం) చాలా నిరాశకు గురయ్యారు. ఈ ప్రవర్తన విశ్వాసఘాతుకంగా భావించారు. ఆయన ఎంతగా వేదనకు గురయ్యారంటే వారికి విడాకులు ఇస్తానని హెచ్చరించారు కూడా. ఈ సూరాలో ప్రవక్త(సఅసం) భార్యలను ఉద్దేశించి, వారి వివాదాల విషయమై కఠినంగా హెచ్చరికలు చేయబడ్డాయి.

ఈ సూరాలో భార్యలకు సంబంధించి రెండు విభిన్నమైన ఉదాహరణలను ఇవ్వడం జరిగింది. లూత్(అస), నూహ్(అస) వంటి విశ్వాసులను పెళ్ళాడిన అవిశ్వాస భార్యలకు సంబంధించినది మొదటి ఉదాహరణ. రెండవ ఉదాహరణలో అవిశ్వాసిని పెళ్ళాడిన విశ్వాసి అయిన భార్య గురించి చెప్పడం జరిగింది. ఇందులో ఫిర్ఔన్ భార్య గురించి తెలియజేయడం జరిగింది. అలాగే అవివాహిత కన్య అయిన మర్యం గురించి కూడా ప్రస్తావించబడింది. ఈ ఉదాహరణల ద్వారా తెలుసుకోవలసిన పాఠాలు ఏమంటే, తీర్పుదినాన కుటుంబ సంబంధాలు ఏ విధంగాను ఉపయోగపడవు. ఆ రోజున ఉపయోగపడేది మంచిపనులే. భార్య అయినా, భర్త అయినా ఎవరు చేసుకున్న మంచి పనులు వారికే ఉపయోగపడతాయి. బాధాకరమైన శిక్ష నుంచి మనిషిని కాపాడేది సదాచరణ మాత్రమే.

## 66. అత్ తహ్రీమ్ సూరా

سُورَةُ التَّحْرِيمِ

అవతరణ : మదీనా ఆయతులు :12

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

**1** ఓ ప్రవక్తా! అల్లాహ్ నీ కోసం ధర్మ సమ్మతం చేసిన దానిని నువ్వెందుకు (నీ కొరకు) నిషేధించుకుంటున్నావు?[1] (ఏమిటి?) నువ్వు నీ భార్యల ప్రసన్నతను పొందగోరుతున్నావా? అల్లాహ్ క్షమాశీలుడు, దయామయుడు.

يٰۤاَيُّهَا النَّبِيُّ لِمَ تُحَرِّمُ مَاۤ اَحَلَّ اللّٰهُ لَكَ ۚ تَبْتَغِيْ مَرْضَاتَ اَزْوَاجِكَ ؕ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ①

1. ఇంతకీ అంతిమ దైవప్రవక్త (సఅసం) తన కొరకు నిషేధించుకున్న ఆ వస్తువు ఏమిటి? దేవుడు ఈ విషయమై ఎందుకింతగా అప్రసన్నుడయ్యాడు? అని ప్రశ్నించుకుంటే ఈ సందర్భంగా ఒక సుప్రసిద్ధ సంఘటన ముందుకు వస్తుంది. సహీహ్ బుఖారీ తదితర హదీసు గ్రంథాలలో వచ్చిన దాని ప్రకారం దైవప్రవక్త (స) ప్రతిరోజూ తన ధర్మపత్ని అయిన హజ్రత్ జైనబ్ బిన్తె జహష్ (ర.అన్హా) వద్దకు వెళ్ళి కాస్సేపు ఆగేవారు. ఆమె గారిచ్చిన తేనెను ఆయన సేవించేవారు. దైవప్రవక్త (స) ఈ విధంగా మామూలుకన్నా కొంత ఎక్కువ సమయం అక్కడ గడపటాన్ని హజ్రత్ హఫ్సా, హజ్రత్ ఆయిషా (ర.అన్హా)లు గమనించారు. దైవప్రవక్త (స)ను అక్కడ ఆగకుండా చేయటానికి వారిద్దరూ ఒక పథకం తయారుచేశారు. ఈ పథకం ప్రకారం దైవప్రవక్త (స) తామిద్దరిలో ఎవరింటికి వచ్చినాసరే, "దైవప్రవక్తా (స)! తమరి నోటినుంచి మగాఫీర్ (అదొక రకమైన పువ్వు. దాని వాసన కాస్త వెగటుగా ఉంటుంది) వాసన వస్తోందేమిటి?" అని అడగాలి. వారు అనుకున్నంత పనీ చేశారు కూడా. వారి ప్రశ్నకు దైవప్రవక్త (స) సమాధానమిస్తూ, "ఏమిటీ, నా నోటినుంచి దుర్వాసన వస్తోందా? నేను జైనబ్ ఇంట కేవలం తేనె మాత్రమే సేవించానే! సరే, ఇకనుంచి ఎన్నడూ తేనె త్రాగనని నేను ఒట్టేసుకుంటున్నాను. కాని ఈ సంగతి మీరెవరికీ చెప్పొద్దు" అన్నారు (సహీహ్ బుఖారీ – అత్తహ్రీమ్ సూరా వ్యాఖ్యానం). సుననె నసాయిలో వచ్చిన దాని ప్రకారం ఆయన (స) తన స్వాధీనంలో ఉన్న ఒక బానిసరాలిని తన కొరకు నిషేధించుకున్నారని ఉంది (షేఖ్ అల్బానీ దీనిని ప్రామాణికమైన ఉల్లేఖనంగా ఖరారు చేశారు). (సుననె నసాయి – 3/83). కాగా;

قَدْ فَرَضَ اللّٰهُ لَكُمْ تَحِلَّةَ اَيْمَانِكُمْ ۚ وَاللّٰهُ مَوْلٰىكُمْ ۚ وَهُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ۝٢

**2** (అనుచితమైన) మీ ప్రతిజ్ఞలను మీరు ఉపసంహరించుకోవటాన్ని అల్లాహ్ విధిగా ఖరారు చేశాడు సుమా![2] అల్లాహ్‌యే మీ సంరక్షకుడు. ఆయనే సర్వజ్ఞాని, వివేక సంపన్నుడు.

మరికొంతమంది విద్వాంసులు దీనిని బలహీన ఉల్లేఖనంగా అభిప్రాయపడ్డారు. ఈ సంఘటన గురించి ఇతర గ్రంథాలలో వచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి – ఆమె పేరు మారియా ఖిబ్తియా (ర.అన్హా). దైవప్రవక్త (స)కు ఇబ్రాహీం అనే అబ్బాయి కలిగింది ఈమె ద్వారానే. ఒకసారి ఈమె హజ్రత్ హఫ్సా (ర.అన్హా) ఇంటికి వచ్చారు. ఆ సమయంలో హఫ్సా ఇంట్లో లేరు. దైవప్రవక్త (స) మాత్రమే ఉన్నారు. వారిద్దరూ తన కుటీరంలో ఏకాంతంలో ఉండగా హజ్రత్ హఫ్సా (ర.అన్హా) ఏతెంచారు. తాను ఇంట్లో లేనపుడు మారియా ఖిబ్తియా తన ఇంట్లోకి రావటం, దైవప్రవక్త (స)తో ఏకాంతంలో గడపటం హఫ్సాకు ఎంతమాత్రం నచ్చలేదు. ఆమెలోని అసహనాన్ని దైవప్రవక్త (స) సయితం పసిగట్టారు. అప్పుడు దైవప్రవక్త (స) హఫ్సాను ప్రసన్నురాలిని చేయటానికి, మారియాను తన కొరకు నిషేధించుకున్నట్టు ఒట్టేసి చెప్పారు. ఈ సంగతి ఎవరి ముందూ ప్రస్తావించరాదని హఫ్సా (ర.అన్హా)కు తాకీదు చేశారు.

దీనిపై ఇమామ్ ఇబ్నె హజర్ ఇలా వ్యాఖ్యానించారు : "ఈ సంఘటన పలు విధాలుగా సంకలనం అయింది. ఒకటి మరో దానికి ఆధారంగా ఉంది. బహుశా ఈ రెండు సంఘటనలూ జరిగి ఉండవచ్చు. ఈ రెండు నిషిద్ధ అంశాల నేపథ్యంలో ఈ ఆయతు అవతరించి ఉండవచ్చు" (ఫత్హుల్ బారీ – తహ్రీమ్ సూరా వ్యాఖ్యానం). ఇమామ్ షౌకానీ కూడా ఇంచుమించు ఇలాగే అభిప్రాయపడ్డారు. దీనిద్వారా అవగతమయ్యే దేమిటంటే దేవుడు ధర్మసమ్మతం (హలాల్) చేసిన ఏ వస్తువునయినా నిషిద్ధం (హరామ్) చేసుకునే అధికారం ఎవరికీ లేదు – చివరికి దైవప్రవక్త (సఅసం)కు కూడా ఈ నిర్ణయాధికారం లేదు.

2. అంటే – ఏదైతే చెయ్యకూడదని శపథం చేసుకున్నారో దానికి పరిహారం చెల్లించి, దానిని తిరిగి చేసేందుకు అనుమతి ఇచ్చాడు. ప్రమాణానికి (ప్రతిజ్ఞకు) సంబంధించిన ఈ పరిహారం గురించి అల్ మాయిద సూరా 89వ వచనంలో వివరించబడింది. అందువల్ల దైవప్రవక్త (స) కూడా పరిహారం ఇచ్చారు. (ఫత్హుల్ ఖదీర్).

3 ప్రవక్త తన భార్యలలో ఒకామెతో ఒక రహస్య విషయం చెప్పినప్పుడు[3], ఆమె ఆ విషయాన్ని (మరొకామెకు) తెలియపరిచింది.[4] ఈ సంగతిని అల్లాహ్ తన ప్రవక్తకు తెలియపరచగా, ప్రవక్త ఈ విషయాన్ని కొంతచెప్పి, మరికొంత దాటవేశాడు.[5] ప్రవక్త ఈ సమాచారాన్ని తన భార్యకు తెలిపినపుడు, 'ఇంతకీ ఈ విషయం మీకెవరు తెలిపారు?'[6] అని ఆమె అడిగింది. "అన్నీ తెలిసిన, సర్వం

وَإِذْ أَسَرَّ النَّبِيُّ إِلَىٰ بَعْضِ أَزْوَاجِهِ حَدِيثًا فَلَمَّا نَبَّأَتْ بِهِ
وَأَظْهَرَهُ اللَّهُ عَلَيْهِ عَرَّفَ بَعْضَهُ وَأَعْرَضَ عَن بَعْضٍ
فَلَمَّا نَبَّأَهَا بِهِ قَالَتْ مَنْ أَنبَأَكَ هَٰذَا قَالَ نَبَّأَنِيَ

ఈ విషయంలో పండితుల మధ్య అభిప్రాయభేదం ఉంది. ఒక వ్యక్తి ఏదైనా ఒక వస్తువును తన కొరకు నిషేధించుకుంటే అతనేం చేయాలి? అత్యధిక మంది విద్వాంసుల ప్రకారం ఒక్క భార్య తప్ప మరే వస్తువూ అతని కొరకు నిషిద్ధం (హరామ్) కాజాలదు. అతను పరిహారం చెల్లించవలసిన అవసరం కూడా లేదు. కాని అతను భార్యను తన కొరకు నిషిద్ధంగా ప్రకటిస్తే మాత్రం ఇది అతనికి వర్తిస్తుంది. అలా ప్రకటించటం వెనుక అతని ఉద్దేశం విడాకులివ్వటమే అయి ఉంటే విడాకులిచ్చేసినట్లే. ఒకవేళ విడాకులివ్వాలన్నది అతని అభిమతం కాకుంటే మాత్రం అది ప్రమాణం (ప్రతిజ్ఞ)గా పరిగణించబడుతుంది. అట్టి పరిస్థితిలో అతను పరిహారం (కఫ్ఫారా) చెల్లించవలసి ఉంటుంది. (ఐసరుత్తఫాసీర్).

3. ఆ రహస్య విషయం తేనె విషయమో లేక మారియా (ర.అన్హా)ను నిషేధించుకోవటమో అయి ఉంటుంది. ఈ విషయాన్ని ఆయన (స) హజ్రత్ హఫ్సా (ర.అన్హా)తో చెప్పారు.

4. హజ్రత్ హఫ్సా (ర.అన్హా) ఈ విషయాన్ని హజ్రత్ ఆయిషా (ర.అన్హా)కు చేరవేశారు.

5. తాను చెప్పిన రహస్యాన్ని రట్టుచేసిన సంగతిని ఆయన (స) హఫ్సాకు తెలియజేశారు. అయితే తన ఉన్నత స్థానం గౌరవ మర్యాదల దృష్ట్యా ఆయన (సఅసం) దీనిపై ఎలాంటి రాద్ధాంతం చేయకుండా ఎంతో హుందాగా వ్యవహరించారు. విషయాన్ని చూచాయగా మాత్రమే ప్రస్తావించారు.

6. నేను చెప్పిన రహస్యాన్ని నువ్వు బహిర్గతం చేశావుగదా! అని మహాప్రవక్త (సఅసం)

ఎరిగిన అల్లాహ్ నాకీ సంగతిని తెలియ జేశాడు"[7] అని ప్రవక్త చెప్పాడు.

الْعَلِيْمُ الْخَبِيْرُ ③

**4** (ఓ ప్రవక్త సతీమణులారా!) మీరిద్దరూ అల్లాహ్ సమక్షంలో పశ్చాత్తాపం చెందితే[8] (అది మీకే శ్రేయస్కరం). నిశ్చయంగా మీ హృదయాలు వంగిపోయాయి.[9] మీరు గనక ప్రవక్తకు వ్యతిరేకంగా ఒండొకరికి సహాయపడితే ప్రవక్తకు సంరక్షకులుగా అల్లాహ్ ఉన్నాడు. జిబ్రయీలు, సజ్జను లైన విశ్వాసులు (అతనికి) ఆదరువుగా ఉన్నారు – అదీగాక దైవదూతలు కూడా అతనికి సహాయకులుగా ఉన్నారు.[10]

إِنْ تَتُوْبَآ إِلَى اللّٰهِ فَقَدْ صَغَتْ قُلُوْبُكُمَا ۚ وَإِنْ تَظٰهَرَا عَلَيْهِ فَإِنَّ اللّٰهَ هُوَ مَوْلٰىهُ وَجِبْرِيْلُ وَصَالِحُ الْمُؤْمِنِيْنَ ۚ وَالْمَلٰٓئِكَةُ بَعْدَ ذٰلِكَ ظَهِيْرٌ ④

**5** ఒకవేళ అతను (ప్రవక్త) మీకు విడాకు లిస్తే అతి త్వరలోనే అతని ప్రభువు అతనికి మీకు బదులుగా మీకన్నా ఉత్తమురాలైన

عَسٰى رَبُّهٗٓ إِنْ طَلَّقَكُنَّ أَنْ يُّبْدِلَهٗٓ أَزْوَاجًا خَيْرًا مِّنْكُنَّ

నిలదీసినపుడు హజ్రత్ హఫ్సా (ర.అన్హా) ఆశ్చర్యచకితులయ్యారు. ఎందుకంటే ఈ రహస్యాన్ని ఆమె ఆయిషా (ర.అన్హా)కు తప్ప ఇంకెవరికీ చెప్పలేదు. మొదటినుంచీ ఈ తంత్రంలో వారిద్దరే భాగస్థులు. కాబట్టి హజ్రత్ ఆయిషా (ర.అ) కూడా ఈ సంగతిని దైవప్రవక్త (స)కు చెప్పే ప్రసక్తే ఉండదు.

7. దీన్నిబట్టి బోధపడేదేమిటంటే ఖుర్ఆన్ మాత్రమేగాక ఇతర విషయాలు కూడా దైవప్రవక్త (స)కు 'వహీ' ద్వారా తెలియజేయబడేవి.

8. అంటే – మీరు గనక దైవసమక్షంలో పశ్చాత్తాపపడితే మీ పశ్చాత్తాపం స్వీకరించ బడుతుంది.

9. అంటే – దైవప్రవక్త (స)కు ఇష్టంలేని ఒకానొక విషయంలో మీరిద్దరూ కుమ్మక్కు అయ్యారంటే మీ హృదయాలు సత్యం నుండి కొద్దిగా ప్రక్కకు తొలిగాయి. (ఫత్హుల్ ఖదీర్).

10. దైవప్రవక్త (స)కు వ్యతిరేకంగా మీరు జట్టు కట్టినంతమాత్రాన మీరు ప్రవక్తకు ఎలాంటి నష్టం కలిగించలేరు. ఎందుకంటే ప్రవక్తకు దేవుని అండదండలున్నాయి. దైవదూతల, విశ్వాసుల తోడ్పాటు కూడా అతనికి ఉన్నది.

مُسۡلِمَٰتٖ مُّؤۡمِنَٰتٖ قَٰنِتَٰتٖ تَٰٓئِبَٰتٍ عَٰبِدَٰتٖ سَٰٓئِحَٰتٖ
ثَيِّبَٰتٖ وَأَبۡكَارٗا ٥

భార్యలను ప్రసాదిస్తాడు.[11] వారు ముస్లిములు, విశ్వాసం కలిగి ఉన్నవారు, విధేయత చూపేవారు, పశ్చాత్తాపం చెందే వారు, ఆరాధనలు చేసేవారు, ఉపవాసాలు పాటించేవారు అయి ఉంటారు. వారు వితంతువులూ అయి ఉంటారు, కన్యలూ అయి ఉంటారు.[12]

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ قُوٓاْ أَنفُسَكُمۡ وَأَهۡلِيكُمۡ نَارٗا وَقُودُهَا
ٱلنَّاسُ وَٱلۡحِجَارَةُ عَلَيۡهَا مَلَٰٓئِكَةٌ غِلَاظٞ شِدَادٞ لَّا يَعۡصُونَ
ٱللَّهَ مَآ أَمَرَهُمۡ وَيَفۡعَلُونَ مَا يُؤۡمَرُونَ ٦

**6** ఓ విశ్వాసులారా! మీరు మిమ్మల్నీ, మీ కుటుంబీకుల్ని అగ్ని బారినుండి కాపాడు కోండి.[13] (ఆ అగ్ని ఎటువంటిదంటే) మనుషులు, రాళ్లు దాని ఇంధనం కానున్నారు. దానిపై కర్కశులు, బలిష్టులు అయిన దూతలు నియమితులై ఉన్నారు. అల్లాహ్ ఆజ్ఞలను పాలించటంలో వారు ఏమాత్రం అలక్ష్యం చేయరు. పైగా వారికి జారీ చేయబడిన ఆజ్ఞలను వారు ఖచ్చితంగా పాలిస్తారు.

11. ప్రవక్త సతీమణులకు ఈ ఆయతు హెచ్చరిక వంటిది. జాగ్రత్త! మీరేమను కుంటున్నారు!? దేవుడు గనక తలిస్తే ప్రవక్తకు మీకన్నా ఉత్తమురాలైన భార్యలను – మీకు బదులుగా – ప్రసాదిస్తాడు.

12. **"సయ్యిబాత్"** ( ثَيِّبَاتٍ ) అంటే తిరిగివచ్చే వారు అని అసలు అర్థం. వితంతువు అయిన స్త్రీని 'సయ్యిబ్' అని ఎందుకంటారంటే, ఆమె తన భర్త నుండి తిరిగివస్తుంది (భర్తను కోల్పోయి వస్తుంది). కన్య (బిక్రున్) అంటే – ఇంకా భర్త పొందు ఎరగనిది, సృష్టించబడిన స్థితిలోనే ఉన్నది అని అర్థం (ఫత్‌హుల్ ఖదీర్).

13. ఈ ఆయతులో విశ్వాసులైన ముస్లింలకు అత్యంత ముఖ్యమైన వారి బాధ్యతను గుర్తు చేయటం జరిగింది. అదేమంటే వారు తమతోపాటు తమ కుటుంబసభ్యులను కూడా సంస్కరించాలి. వారికి ధార్మికంగా మంచి శిక్షణ ఇవ్వాలి. అప్పుడే వారు నరకాగ్ని బారినుండి రక్షించుకోగలుగుతారు. అందుకే పిల్లలు ఏడేండ్ల వయస్సుకు చేరుకోగానే వారికి నమాజు గురించి ప్రోత్సహించాలని, పదేండ్ల తరువాత వారు నమాజుల పట్ల

يٰٓاَيُّهَا الَّذِيْنَ كَفَرُوْا لَا تَعْتَذِرُوا الْيَوْمَ ۭ اِنَّمَا تُجْزَوْنَ مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝

7 ఓ అవిశ్వాసులారా! ఈ రోజు మీరు సాకులు చెప్పకండి. మీరు చేసుకున్న కర్మల ఫలితం మాత్రమే మీకివ్వబడుతుంది.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا تُوْبُوْٓا اِلَى اللّٰهِ تَوْبَةً نَّصُوْحًا ۭ عَسٰى رَبُّكُمْ اَنْ يُّكَفِّرَ عَنْكُمْ سَيِّاٰتِكُمْ وَيُدْخِلَكُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۙ يَوْمَ لَا يُخْزِي اللّٰهُ النَّبِيَّ وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ ۚ نُوْرُهُمْ يَسْعٰى بَيْنَ اَيْدِيْهِمْ وَبِاَيْمَانِهِمْ يَقُوْلُوْنَ رَبَّنَآ اَتْمِمْ لَنَا نُوْرَنَا وَاغْفِرْ لَنَا ۚ اِنَّكَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝

8 ఓ విశ్వాసులారా! అల్లాహ్ వైపు పశ్చాత్తాపంతో మరలండి – నిష్కల్మషమైన పశ్చాత్తాపభావంతో![14] మీ ప్రభువు మీ పాపాలను మీనుండి దూరం చేయవచ్చు. క్రింద సెలయేళ్లు ప్రవహించే (స్వర్గ) వనాలలో మీకు ప్రవేశం కల్పించవచ్చు. ఆ రోజు అల్లాహ్ ప్రవక్తనూ, అతని వెంట నున్న విశ్వాసులను అవమానపరచడు. వారి కాంతి వారి ముందూ, వారి కుడి వైపూ పరుగెడుతూ ఉంటుంది. అప్పుడు వారిలా వేడుకుంటూ ఉంటారు : "మా ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణం గావించు.[15] మమ్మల్ని క్షమించు.

అశ్రద్ధవహిస్తే వారిని దండించాలని మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) చెప్పారు (సుననె అబూ దావూద్, సుననె తిర్మిజీ – కితాబుస్సలాత్). అలాగే వారిచేత ఉపవాసాలు పాటింపజేయాలి. ఇతర షరీయతు ఆదేశాలను కూడా వారు అవలంబించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే వారు పెద్దవారయ్యాక సత్యధర్మమైన ఇస్లాంకు కట్టుబడి జీవితం గడుపుతారు (ఇబ్నె కసీర్).

14. నిష్కల్మషమైన లేక నిజమైన పశ్చాత్తాపం అంటే ఇది : 1. మనిషి తాను చేసిన ఏ పాపం పట్ల పశ్చాత్తాపం చెందుతున్నాడో దాన్ని త్యజించాలి. 2. ఆ తప్పుపై దైవ సమక్షంలో సిగ్గుతో కుమిలిపోవాలి. 3. ఇకమీదట ఎన్నడూ దానిని తిరిగి చేయనని సంకల్పించుకోవాలి. 4. తాను చేసిన తప్పు మానవహక్కులకు సంబంధించినదైతే– ఉదాహరణకు: ఎవరి హక్కునయినా తాను కబళించి ఉంటే, దాన్ని తిరిగి ఇచ్చివేయాలి. తాను దౌర్జన్యం చేసిన వారికి క్షమాపణ చెప్పాలి. కేవలం ముఖం మీద లెంపలేసుకున్నంత మాత్రాన ఒరిగేదేమీ ఉండదు.

15. కపటుల కాంతి ఆర్పివేయబడినప్పుడు విశ్వాసులు ఈ విధంగా ప్రార్థిస్తారు. అల్

నిశ్చయంగా నీవు అన్నింటిపై అధికారం కలవాడవు.”

**9** ఓ ప్రవక్తా! అవిశ్వాసులతో, కపటులతో పోరాడు.[16] వారి పట్ల కఠినంగా వ్యవహరించు.[17] వారి నివాసం నరకం.[18] అది చాలా చెడ్డ గమ్యం.

يَآأَيُّهَا النَّبِيُّ جَاهِدِ الْكُفَّارَ وَالْمُنٰفِقِيْنَ وَاغْلُظْ عَلَيْهِمْ ۚ وَمَأْوٰىهُمْ جَهَنَّمُ ۖ وَبِئْسَ الْمَصِيْرُ ۝٩

**10** అల్లాహ్ అవిశ్వాసుల (హితబోధ) కోసం నూహు, లూతు భార్యల ఉదాహరణలను ఇస్తున్నాడు.[19] వారిద్దరూ మా దాసుల్లోని ఇద్దరు సజ్జనుల ఆధ్వర్యంలో

ضَرَبَ اللّٰهُ مَثَلًا لِّلَّذِيْنَ كَفَرُوا امْرَاَتَ نُوْحٍ وَّامْرَاَتَ لُوْطٍ ۖ كَانَتَا تَحْتَ عَبْدَيْنِ مِنْ عِبَادِنَا صَالِحَيْنِ

హదీద్ సూరాలో దీని వివరాలు వచ్చాయి. స్వర్గంలో ప్రవేశించేవరకూ ఈ కాంతిని మిగిల్చి ఉంచమని, పూర్తి కాంతిని ప్రసాదించమని వారు విన్నవించుకుంటారు.

16. అవిశ్వాసులతో ధర్మయుద్ధం చేయటంతో పాటు కపటులకు కూడా గుణపాఠం నేర్పాలి. ముఖ్యంగా వారు షరీయతు పరిమితులను ఉల్లంఘించినట్లు రుజువైనపుడు కపటులను కఠినంగా శిక్షించాలి.

17. అంటే – ధర్మపరిచయం విషయంలో వారి యెడల చాలా ఖచ్చితంగా ఉండు. షరీయతు ఆదేశాలలో కూడా వారిపట్ల నిర్ద్వంద్వంగా వ్యవహరించు. ఎందుకంటే వారు మృదువుగా వ్యవహరిస్తే వినే రకం కాదు. దండోపాయమే వారికి తగిన మందు. దైవసందేశ ప్రచారకార్యంలో మృదుత్వం అవసరమే. కాని ఒక్కోసారి సూటిగా వ్యవహరించాల్సిన అవసరం కూడా ఏర్పడుతుంది. ప్రతిచోటా మెతక వైఖరి మంచిది కాదు. అలాగే ప్రతిచోటా కఠినవైఖరి కూడా మంచిది కాదు. పరిస్థితుల స్వరూపాన్ని బట్టి, వ్యక్తుల, సముదాయాల మనస్తత్వాలనుబట్టి తగు విధానాన్ని అవలంబించవలసి ఉంటుంది.

18. అంటే – అవిశ్వాసుల, కపటుల నివాస స్థలం నరకం అవుతుంది.

19. అరుదైన, విచిత్రమైన ఒక సంఘటనను బోధించి దానిద్వారా అటువంటి మరో స్థితిని, సంఘటనను వివరించటాన్ని ‘మసలున్’ (ఉపమానం లేక ఉదాహరణ) అంటారు. ఈ ఆయతులో కూడా అవిశ్వాసుల కరడు గట్టిన వ్యతిరేకతను ఎత్తిచూపుతూ, వారి బోధనార్థం గతంలోని ఉదాహరణ ఇవ్వబడింది. ఇది నూహ్ ప్రవక్తగారి భార్య ఉపమానం.

فَخَانَتٰهُمَا فَلَمْ يُغْنِيَا عَنْهُمَا مِنَ اللّٰهِ شَيْـًٔا وَّقِيْلَ
ادْخُلَا النَّارَ مَعَ الدّٰخِلِيْنَ ﴿١٠﴾

ఉండేవారు. అయితే వారిద్దరూ తమ భర్తల పట్ల ద్రోహానికి ఒడిగట్టారు.[20] అందువల్ల వారిద్దరు (సజ్జనదాసులు) దైవశిక్ష విషయంలో వారిని (తమ భార్యలను) ఏ విధంగానూ ఆదుకోలేక పోయారు.[21] "పొండి, నరకానికి పోయే వారితో పాటు మీరూ పోయిపడండి"[22] అని ఆ స్త్రీలిరువురితో అనబడింది.

وَضَرَبَ اللّٰهُ مَثَلًا لِّلَّذِيْنَ اٰمَنُوا امْرَاَتَ فِرْعَوْنَ اِذْ قَالَتْ
رَبِّ ابْنِ لِيْ عِنْدَكَ بَيْتًا فِي الْجَنَّةِ وَنَجِّنِيْ مِنْ فِرْعَوْنَ وَعَمَلِهٖ

**11** మరి అల్లాహ్ విశ్వాసుల కొరకు ఫిరౌను భార్య ఉదాహరణను ఇస్తున్నాడు.[23] అప్పుడామె ఇలా వేడుకున్నది : "నా ప్రభూ! నా కోసం నీ దగ్గర–స్వర్గంలో – ఒక గృహాన్ని నిర్మించు. నన్ను ఫిరౌను

20. ఇక్కడ **'ద్రోహం'** అంటే భావం శీలానికి సంబంధించిన ద్రోహం కాదు. ఆ మాటకొస్తే ఏ ప్రవక్త భార్య కూడా చెడునడత గలది కాజాలదన్న విషయంపై విద్వాంసులందరి మధ్య ఏకాభిప్రాయం ఉంది (ఫత్హుల్ ఖదీర్). అయితే నూహు, లూతు ప్రవక్తల భార్యలు తమ భర్తల సందేశాన్ని నమ్మలేదు. పైగా వారు కాపట్యానికిలోనై తమ భర్తల సందేశానికి వ్యతిరేకంగా, తమ జాతి జనులకు మద్దతు ఇచ్చారు. ఉదాహరణకు: హజ్రత్ నూహు భార్యనే చూడండి, ఆమె తన భర్త గురించి జనులకు చెబుతూ 'ఆయన గారికి పిచ్చిపట్టుకున్నట్టుంది' అని అనేది. అలాగే లూతు భార్య తన భర్తకు వ్యతిరేకంగా గూఢచారి కార్యకలాపాలు నిర్వహించేది. తన భర్త దగ్గరికి వచ్చిన యువ అతిథుల గురించి ఆమె తన జాతి వారికి సమాచారం అందజేసింది. మరికొంతమంది వ్యాఖ్యాతల ప్రకారం వీరిద్దరూ తమ భర్తల గురించి ప్రజలకు చాడీలు చెప్పేవారు.

21. హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం), హజ్రత్ లూత్ (అలైహిస్సలాం)లు దైవప్రవక్తలు, దైవసామీప్యం పొందిన దాసులై ఉండి కూడా తమ భార్యలను దైవశిక్షనుండి రక్షించలేకపోయారు.

22. ఈ మాట వారికి ప్రళయదినాన అనబడుతుంది లేదా మరణ సమయంలో అనబడింది. అవిశ్వాసుల ఈ ఉపమానాన్ని ఇక్కడ ప్రత్యేకంగా ఇవ్వటంలోని ఉద్దేశం అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) వారి సతీమణులను హెచ్చరించటమే. వారు ముమ్మాటికీ

وَنَجِّنِي مِنَ الْقَوْمِ الظَّلِمِينَ ⑪

నుండి, అతని (దుష్ట) పోకడ నుండి రక్షించు. దుర్మార్గ జనుల నుండి నాకు విముక్తిని ప్రసాదించు."

وَمَرْيَمَ ابْنَتَ عِمْرَٰنَ الَّتِي أَحْصَنَتْ فَرْجَهَا فَنَفَخْنَا فِيهِ مِن رُّوحِنَا وَصَدَّقَتْ بِكَلِمَٰتِ رَبِّهَا وَكُتُبِهِۦ وَكَانَتْ مِنَ الْقَٰنِتِينَ ⑫

**12** మరి ఇమ్రాన్ కుమార్తె అయిన మర్యమ్ (ను కూడా ఉదాహరిస్తు న్నాడు).[24] ఆమె తన మానాన్ని కాపాడు కున్నది. మరి మేము మా తరఫున ఆమెలో ప్రాణాన్ని ఊదాము. మరి ఆమె తన ప్రభువు వచనాలను,[25] ఆయన గ్రంథాలను సత్యమని ధృవపరచింది. ఆమె వినయవిధేయతలు గల స్త్రీమూర్తుల కోవకు చెందినది.[26]

దైవప్రవక్త (స) ఇంటికి దీపాల వంటివారే. వారు ఇతర మహిళామణుల కన్నా శ్రేష్ఠులు అన్నది కూడా నిజమే. అయినాసరే వారు గనక దైవప్రవక్త (సఅసం)ను ఎదిరించినా, లేక దైవప్రవక్త (స) మనసు నొప్పించినా అది క్షంతవ్యం కాజాలదు. దేవుడు వారిని నిలదీయవచ్చు. అదే గనక జరిగితే వారిని ఇక కాపాడేవాడెవడూ ఉండడు.

23. అంటే ముస్లింలలో సహనస్థయిర్యాలను, ధైర్యసాహసాలను, వజ్రసంకల్పాన్ని నూరి పోయటం కోసం ఫిరౌను భార్యను ఉపమానంగా పేర్కొన్నాడు. ఫిరౌను లాంటి కరడు గట్టిన దైవవిరోధి భార్యయే విశ్వాస మార్గంలో నిలకడ కలిగి ఉన్నప్పుడు, మీరు మాత్రం ఎందుకు స్థిరంగా ఉండలేరు? అని అల్లాహ్ యిక్కడ చెప్పదలిచాడు.

24. హజ్రత్ మర్యమ్ (అలైహిస్సలాం)ను ఇక్కడ ప్రస్తావించటంలోని ఉద్దేశ్యం ఇది: ఆమెగారు మార్గవిహీనులైన జనుల మధ్య నివసిస్తూ కూడా శీలవతిగా, వినయవతిగా రాణించి దైవప్రసన్నతను చూరగొన్నది. దేవుడామెకు ప్రపంచ మహిళలందరిపై శ్రేష్ఠతను ప్రసాదించాడు.

25. ఇక్కడ ప్రభువు వచనాలు అంటే దైవసూచనలు, దైవాజ్ఞలు అని భావం.

26. ఆమె పుట్టిన వంశం దైవభక్తుల వంశం. ఆ వంశంలో అంతకు ముందు చాలామంది సజ్జనులు, విధేయులు జన్మించారు. ఆమె కూడా సద్వర్తనలో ఎన్నదగ్గ మహిళ.

హదీసులో ఇలా ఉంది: "స్వర్గంలోని స్త్రీలలో అందరికన్నా ఉత్తములు హజ్రత్ ఖదీజా, హజ్రత్ ఫాతిమా, హజ్రత్ మర్యమ్, ఫిరౌన్ భార్యయగు ఆసియాలు." (ముస్నద్ అహ్మద్ –1/293; అస్సహీహాతు లిల్ అల్‌బానీ – 1508). మరొక హదీసులో మహాప్రవక్త (సఅసం) ఇలా ప్రవచించారు : "పురుషులలో పూర్ణపరిణతి గలవారు చాలామంది గతించారు. కాని స్త్రీలలో పరిపూర్ణత నొందినవారు ఫిరౌను భార్యయగు ఆసియా, ఇమ్రాన్ పుత్రిక అయిన మర్యమ్, ఖువైలిద్ కుమార్తె అయిన ఖదీజా (ర.అ)లే. కాగా; సరీద్ వంటకానికి ఇతర వంటకాలపై ఎటువంటి ఆధిక్యత ఉందో మహిళలలో ఆయిషా (ర.అన్హా)కు కూడా అటువంటి ఆధిక్యతే ఉంది (సహీహ్ బుఖారీ – కితాబు బద్‌యిల్ ఖల్ఖ్; సహీహ్ ముస్లిం – కితాబుల్ ఫజాయెల్).